

జాబ్ మేళాలో 17 మందికి ఉద్యోగ కల్పన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎపి నైపుణ్యాభివద్ధి సంస్థ, జిల్లా ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో 17 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. జిల్లా నైపణ్యాధికారి గంటా సుధాకర్, జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళాలు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయని, వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో 3 కంపెనీలు పాల్గొన్నాయని 59 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 17 మంది ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎస్‌డిఒ పెరుమాళ్, కళాశాల ట్రైనింగ్ ఆఫీసర్ ఎం.విష్ణు బాబు, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ సురేష్ గండి, జిల్లా నియామక అధికారి డి.పావనీ ప్రియ పాల్గొన్నారు.

ఇసుక సరఫరాకు అడ్డంకులు తొలగించాలి

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రామానాయుడు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

డిమాండ్‌కు అనుగుణంగా ప్రజలకు ఇసుక సరఫరా చేయడానికి ఉన్న అడ్డంకులను తొలగించాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ధవళేశ్వరం కాటన్ అతిథి గృహంలో శుక్రవారం రాత్రి ఉచిత ఇసుకపై జిల్లా నేతలు, అధికారులతో మంత్రి రామానాయుడు సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల అధికారులూ సమన్వయంతో పని చేసి సులువుగా ఇసుక లభించేలా సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంఎల్‌ఎలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు, కలెక్టర్ ప్రశాంతి, జెసి ఎస్.చిన్నరాముడు పాల్గొన్నారు.

అనంతరం మంత్రి రామానాయుడు కొవ్వూరు మండలం వాడపల్లి, ఔరాంగబాద్‌లో ఇసుక రీచ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోట్స్ మ్యాన్ సొసైటీ సభ్యులతో సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రకతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను ఉచితంగా ప్రజలకు మరింత సరళీకృత విధానంలో వినియోగదారులకి అందించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందులో భాగంగా నేడు క్షేత్ర స్థాయిలో ఇసుక ర్యాంపులను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారం ఇసుక దోపిడీ చేశారన్నారు. నేషనల్ ట్రిబ్యునల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అభ్యంతరాలు ఉండటం వల్ల కొన్ని ఇసుక ర్యాంపులను ప్రారంభించ లేకపోయామన్నారు. బోట్స్ మ్యాన్ సొసైటీ సభ్యులతో తీసుకువచ్చే ఇసుకను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా, సమస్యను పరిష్కరించి వినియోగదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఇంకా గోదావరిలో అటు కృష్ణానదిలో వరద ప్రభావం ఉందని, దీన్ని అధిగమించి వినియోగదారులకు పూర్తిస్థాయిలో ఇసుకను అందజేస్తామని తెలిపారు. ఓపెన్ రీచ్‌లు కూడా ప్రారంభమైతే వినియోగదారుల డిమాండ్‌కు తగ్గట్టు అందరికీ ఇసుక అందుబాటులో ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం సుమారు రూ.40 వేల కోట్లను ఇసుకపై అక్రమ ఆదాయాన్ని సమకూర్చుకుందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పథకం ద్వారా ప్రజలకు ఉచితంగానే ఇసుకను అందించాలని కృషి చేస్తోందన్నారు. వినియోగదారులు వారి అవసరాలకు అనుగుణంగా ట్రాక్టర్లు, యడ్ల బండ్లపై ఇసుకను ఉచితంగా తీసుకొని వెళ్లవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే స్పష్టం చేశారని, ఈ విధానానికి అణుగుణంగా క్షేత్ర స్థాయిలో అమలు చేసేందుకు అధికారులు పని చెయ్యాల్సి ఉంటుందని తెలిపారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు అవసరమైన ఇసుక కొవ్వూరు, రాజమండ్రి నుంచి వినియోగదారులకు అందుబాటులో ఉందని మంత్రి తెలిపారు.



కొవ్వూరులో ఇసుక ర్యాంపును పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

రెడ్ క్రాస్ ఆధ్వర్యాన 7న క్యాన్సర్‌పై సదస్సు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

క్యాన్సర్‌ను గుర్తించడం, నివారించడం, చికిత్సపై నవంబర్ 7న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ పి.ప్రశాంతి అన్నారు. తెలిపారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నవంబర్ 7న క్యాన్సర్ డే సందర్భంగా రాజమహేంద్రవరం కోటగుమ్మం సెంటర్లో క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నవ సమాజ నిర్మాణం కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వాలు పెంచే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా అందరినీ భాగస్వామ్యం చేస్తూ ముందుకు వెళు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రటరీ జక్కంపూడి విజయలక్ష్మి, డిఎంహెచ్‌ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, దుర్గేష్, ఎ.నరేష్‌రాజు, లంక సత్యనారాయణ, కెఎల్‌ఎన్.రెడ్డి, పెదపాటి డాక్టర్ బాబు, ఎస్.రమేష్ బాబు, బండి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి-కడియం

ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని, సమస్యలు పరిష్కరించాలని ఎపి ఎస్‌సి, ఎస్‌టి బిసి మైనారిటీ ఎంప్లాయాస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పులిదిండి రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉద్యోగుల పిఆర్‌సి, పెండింగ్ బిల్లుల విషయమై ఉద్యోగ సంఘాల నాయకులు అడిగిన సందర్భాల్లో వారి మీద కక్ష సాధింపులు చేపట్టారన్నారు. ఇప్పటికింకా పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరగలేదన్నారు. ఎపిజిఎల్‌ఐ మెచ్యూరిటీకి సంబంధించిన పాలసీల క్లైములు అగమ్య గోచరంగా ఉన్నాయన్నారు. అవసరార్థం ఉద్యోగి దాచుకున్న జిపిఎఫ్ అడ్వాన్సులు, పార్ట్ ఫైనల్ బిల్లుల చెల్లింపు ఎప్పుడు జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా పేరుకుపోయిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని, ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించి 12వ వేతన సవరణ విషయంలో చొరవ చూపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలో ముఖ ఆధారిత హాజరును స్వాగతిస్తున్నామని, కానీ కొన్ని ప్రాంతాల్లో ఇంటర్నెట్, సిగ్నల్స్ ఇబ్బందులు ఉన్నాయన్నారు. అత్యవసర, ప్రమాదకరంగా ఉన్న కేసులు వచ్చిన కొన్ని సందర్భాల్లో ఎక్కువ సమయం విధులు నిర్వర్తించాల్సి వస్తుందన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని కొంత సమయం ఉద్యోగులకు ఇన్‌కమింగ్ గ్రేస్ పీరియడ్ ఇవ్వాలని కోరారు. ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియ వెంటనే చేపట్టాలన్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-తాళ్లపూడి

ప్రజల నుంచి వచ్చిన అన్ని సమస్యలను సచివాలయ స్థాయిలోనే పరిష్కరించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం తాళ్లపూడి మండలానికి వచ్చిన ఎంఎల్ఎ మండల కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముప్పిడి మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటు వేసేందుకు పట్టభద్రులతోపాటు ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ఓటు నమోదు చేయించుకునేలా అధికారులు చూడాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఓటు నమోదు చేయించుకోవాలన్నారు. తహశీల్దారు కార్యాలయ గణాంకాధికారి జోడాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంఎల్‌సి ఓటు హక్కుకు సంబంధించిన ఫారాలు తహశీల్దారు కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ రమణ, అల్లూరి విక్రమాదిత్య, చిన్ని పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ముప్పిడి



దీక్షాపరులతో చర్చలు జరుపుతున్న ఎఎస్‌పి

నిరవధిక దీక్ష భగ్నానికి పోలీసుల యత్నం

ప్రజాశక్తి-గోకవరం

గుమ్ముళ్ళదొడ్డిలో కాలుష్య కారకమైన అస్సాగో ఫ్యాక్టరీని తక్షణమే తొలగించాలని నాలుగు రోజులుగా చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను భగ్నం చేసేందుకు శుక్రవారం సాయంత్రం పోలీసులు ప్రయత్నించగా దీక్ష చేస్తున్న మరోతి శివ గణేష్, పాటంశెట్టి సూర్యచంద్ర దంపతులు అడ్డుకున్నారు. దీక్షా శిబిరం వద్ద గల రామాలయం లోపలికి వెళ్ళి తలుపులకు తాళాలు వేసుకున్నారు. దీక్షా శిబిరం వద్దకు వచిక్చన ఎఎస్‌పి సుబ్బరాజు సిబ్బంది నిరాహారదీక్ష విరమించమని కోరగా వారు నిరాకరించారు. కాలుష్య కారకమైన ఇథనాల్ ఫ్యాక్టరీని తక్షణమే తొలగించాలని, అప్పుడే తమ దీక్షను విరమిస్తామని వారు చెప్పడంతో పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా దీక్షాపరులు మాట్లాడుతూ సంబంధిత పరిశ్రమల శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా ఇక్కడికి వచ్చి ఫ్యాక్టరీని తొలగిస్తామని స్పష్టంగా హామీ ఇచ్చిన తర్వాతనే తాము తమ దీక్షను విరమిస్తామని వారు స్పష్టం చేశారు.

పలు గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే

ప్రజాశక్తి - ఉండ్రాజవరం


మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యశాఖ సిబ్బంది చివటం ప్రధాన రహదారిపై, రోడ్ల పక్కన చెత్త తొలగించి, శుభ్రం చేశారు. ప్రజలకు పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించారు. మండల శానిటేషన్ కో ఆర్డినేటర్ కత్తుల ప్రకాష్ సూర్యారావు పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు గుణ్ణం ప్రసాదరావు, రత్నం, కె.విజయ్ కుమారి, డి.సూర్యకుమారి, ఆశాలు కె.విజయలక్ష్మి, ఎస్.సంధ్యారాణి పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్‌లు రద్దు

ప్రజాశక్తి-గోపాలపురం

దీపావళి మందు గుండు సామాగ్రి తాత్కాలిక లైసెన్స్‌దారులు నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దారు సిహెచ్.విద్యాపతి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలో మందు గుండు సామాగ్రి ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెలలో దీపావళి సందర్భంగా మందు గుండు సామాగ్రి అమ్మకాలు జరిపేందుకు తాత్కాలిక లైసెన్సుల కోసం ఏడు దరఖాస్తులు వచ్చాయనఆనరు. వ్యాపారులు సూచించిన ప్రదేశాలను పరిశీలించినట్టు ఆయన తెలిపారు. ఒక గ్రామంలో లైసెన్సు మరొక గ్రామానికి బదిలీ అవదని తెలిపారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ రాజు, విఆర్‌ఒలు శ్రీనివాస్, లక్ష్మి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



బాపూజీ మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి-పెరవలి

ప్రజాశక్తి కొవ్వూరు విలేకరి గంధం నరసింహ బాపూజీ మృతికి పలువురు సంతాపం తెలిపారు. శుక్రవారం ఆయన అనారోగ్యం కారణంగా మరణించారు. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్‌లో ఆయన చురుకైన పాత్ర పోషించారు. ఆయన మృతికి సంతాపం తెలిపిన వారిలో పిసిసి ప్రధాన కార్యదర్శి అరిగెల అరుణ కుమారి, కొణిదెల శ్రీనివాస్, గడ్డం సాయిబాబా, సాయి సుబ్బారావు, అందే నాగు, సత్యనారాయణ, రాంబాబు, కె.వెంకట్రావు, పాత్రికేయులు టి.చినబాబు, జె.కృష్ణమూర్తి, ఎ.రామకష్ణ టి.బాబూరావు, కుక్కల శ్రీనివాస్, ఇ.రాజు, ఎంవిఎస్.సాయి, జె.రత్న కిషోర్, ఎ.రామకృష్ణ, కె.ఆంజనేయులు ఉన్నారు.

కెనాల్ రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-బిక్కవోలు

రాజమండ్రి-కాకినాడ కెనాల్ రోడ్డు మరమ్మతు పనులకు అనపర్తి ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఈ రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత 12 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా రూ.230 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ పూర్తి కాలేదని, తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక రోడ్ నిర్మాణంపై దృష్టి సారించిందన్నారు. టెండర్ వేసిన సంస్థ నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడంతో తిరిగి వేరే టెండర్ ఇవ్వడానికి అవకాశం లేకపోవడంతో ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూశామన్నారు. గత వైసిపి ప్రభుత్వం కనీసం రోడ్డు మరమ్మతులు కూడా చేయకపోవడంతో రోడ్డు మొత్తం పూర్తిస్థాయిలో పాడయ్యిందని తెలిపారు. రూ.6.5 కోట్ల నిధులతో మరమ్మతు పనులను ప్రారంభించినట్టు తెలిపారు.

పాడి పశువుల గణన ప్రారంభం

ప్రజాశక్తి-చాగల్లు

దేశవ్యాప్తంగా 21వ పశుగణన శుక్రవారం నుంచి ప్రారంభించినట్టు పశు వైద్యులు డాక్టర్ యు.ముఖేష్ తెలిపారు. ఈ పశు గణనలో అన్ని రకాల పశువుల సంఖ్యను నమోదు చేయడమే కాక, వాటి జాతి, వయస్సు, లింగం వంటి వివరాలను సేకరించనున్నారు. పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లు, కుక్కలు, పందులు, గుర్రాలు వంటి పశువులు, పక్షులు ఈ గణనలో భాగమవుతాయన్నారు. చాగల్లు మండలంలో పశుగణనను నిర్వహించేందుకు 11 మంది సర్వేయర్లు ఉన్నారరన్నారు. వారు మొబైల్ టెక్నాలజీ ద్వారా ఈ సమాచారం సేకరించి, త్వరగా ప్రభుత్వానికి అందిస్తారని తెలిపారు. ఈ గణన పశుసంవర్ధక రంగంలో విధానాల రూపకల్పనకు ఎంతో కీలకమైనదని తెలిపారు.

క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఇద్దరు ఎంపిక

ప్రజాశక్తి - నల్లజర్ల

నల్లజర్ల హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు నాలుగు క్రీడా విభాగాల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు పీడీ టి.త్రిపుర స్వాతి తెలిపారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్థాయి జూనియర్స్ ఖోఖోలో మైనం దుర్గాభవాని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు తెలిపారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, ఎస్‌జిఎఫ్. అండర్ 14 ఇయర్స్, (అథ్లెటిక్స్) విభాగంలో చిలక హర్షవర్ధన్. షాట్‌పుట్, డిస్కస్‌త్రోలో ఎంపికైనట్టు తెలిపారు. వీరిని హెచ్‌ఎం సిహెచ్.కోమలి చిత్ర, విద్యా కమిటీ ఛైర్మన్ కోడూరి నారాయణ రావు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండలంలోని వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వపు విద్యార్థులు కళాశాలకు అవసరమైన రెండు కంప్యూటర్లను అందజేశారు. 1984-86 విద్యా సంవత్సరంలో ఇంటర్ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇటీవల కళాశాలలో ఆత్మీయ సమావేశం సందర్భంగా కళాశాలలోని విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్ల సమస్యను గుర్తించి రూ.40 వేల విలువైన కంప్యూటర్లను శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్‌తో పాటు ఇమ్మని వీరశంకరం, కొలుకుల వెంకన్న బాబు, పురిఘళ్ళ రఘువీర శాస్త్రి, లక్ష్మి, అడ్డాల డేవిడ్ రాజు, రామకృష్ణ, రాధ అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రణాళికా విభాగంపై సమీక్షా సమావేశం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలో వీధి వ్యాపారులను గుర్తించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా వారు వ్యాపారాలను నిర్వహించుకొనేలా స్ట్రీట్ వెండింగ్ జోన్స్ గుర్తించాలని పట్టణ ప్రణాళికా విభాగము అధికారులను కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళికా విభాగం కార్యకలాపాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెప్మా విభాగం గతంలోనే వీధి వ్యాపారులను గుర్తించడం కోసం సర్వే నిర్వహించారని తెలిపారు. వారి వద్ద వివరాలు తీసుకుని వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు వారు తమ వ్యాపారాలను నిర్వహించడం కోసం వెండింగ్ జోన్స్ గుర్తించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్ గార్గ్

ధాన్యం కొనుగోలుకు సక్రమంగా ఏర్పాట్లు

ప్రజాశక్తి-గోపాలపురం

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహించాలని తాహశీల్దార్ విద్యాపతి సూచించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మైత్రి కమిటీ సమావేశంలో ధాన్యం కొనుగోలు సిబ్బందికి, రైస్ మిల్లర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాలపురం మండలంలో 9 ధాన్యం కొనుగోలు కేంద్రాలను గుర్తించినట్టు తెలిపారు. వ్యవసాయ అధికారి బి.రాజారావు మాట్లాడుతూ ఈ సీజన్లో క్వింటాలు ధాన్యం 2,300గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని ఇప్పటికే కొన్ని మండలాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలకు విక్రయించిన రైతులు ఖాతాలలో 24 గంటల లోపే సొమ్ము జమ అయినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి ప్రభాకర్, సొసైటీ సెక్రటరీలు బి.శ్రీనివాస్, జి.హర్ష కుమార్, కోమటికుంట పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

ఫిట్స్‌తో బాధ పడుతున్న వ్యక్తి జనసేన పార్టీ నాయకులు శుక్రవారం రూ.15 వేల సాయం అందించారు. దుద్దుకూరుకు చెందిన పరిటాల కృష్ణ సతీష్ పుట్టుక నుంచి ఫిట్స్‌తో బాధ పడుతున్నాడు. ఆరోగ్యం క్షీణించి కొంతకాలం నుంచి ఆయన ఆహారం కూడా తీసుకోలేని స్థితిలో ఉన్నాడు. జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు, నాయకులు సంబాల శ్రీనివాస్ ఆధ్వర్యాన ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి గంగరాజు, కాట్నం గణేష్, పాపోలు సురేష్, పోలుమాటి నాని, కడియం సూర్యనారాయణ, కట్టుంగ శ్రీనివాస్, మాలే సతీష్ పాల్గొన్నారు.

శ్రీరామకృష్ణకు మెరిట్ అవార్డు

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలో పల్లంట్ల గ్రామానికి చెందిన విద్యార్థి బలుసు మెహర్ శ్రీరామకృష్ణ మహంత్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆర్కిటెక్చర్ విభాగంలో ఫస్ట్ క్లాస్ సాధించిన సందర్భంగా శుక్రవారం అవార్డు అందుకునాన్రు. రూ.లక్ష చెక్కు, షీల్డ్, సర్టిఫికెట్స్, ఎన్‌ఐటి డైరెక్టర్స్, స్పాన్సర్ అందించారు. ఈ సందర్భంగా మహంత్ మాట్లాడుతూ అవార్డుగా ఇచ్చిన రూ.లక్ష మానవత సేవా కార్యక్రమాలకు వినియోగిస్తానని తెలిపారు. జాతీయ స్థాయిలో ఆర్కిటెక్చర్‌లో కాలికట్‌లో ఐదేళ్ల కోర్స్ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులైన మానవత రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులను గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

బస్సుల దారి మళ్లింపు

ప్రజాశక్తి-పెరవలి

నిడదవోలు- నరసాపురం ఆర్ అండ్ బి రోడ్ శనివారం నుండి రోడ్డు రిపేరు కారణంగా శనివారం నుండి మూసివేయడంతో ఆర్‌టిసి బస్సులను రూట్లు మళ్లిస్తున్నట్లు తణుకు డిపో మేనేజర్ సప్తగిరిధర్ కుమార్ తెలిపారు. కవిటం నుండి మార్టేరు వరకు, పెనుగొండ నుండి పెరవలి వరకు రోడ్డు రిపేర్ల కారణంగా రోడ్డు మార్గం ఆపి వేశారన్నారు. తణుకు-నర్సాపురం ఆర్‌టిసి బస్సులు రూట్ మార్చారు. తణుకు-నరసాపురం రూట్‌లో వెళ్లే బస్సులు వయా గోపాలపురం, ఇరగవరం, కంతేరు, ఆలమూరు, కాపవరం నెలమూరు బ్రిడ్జి, లంకల కోడేరు, పాలకొల్లు మీదుగా నరసాపురం నడుస్తాయని తెలిపారు.

800 కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దాదాపు 800 పైగా న్యూట్రి గార్డెన్స్‌ను ఏర్పాటు చేయడానికి లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు తెలిపారు. స్థానిక ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న స్థలాల్లో కిచెన్ గార్డెన్స్ పెంచాలని ప్రభుత్వం నిర్దేశించిందని, ఆ విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. పదివేల మొక్కలు నాటడం కూడా లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వలివేటి ప్రసాద్ ఈ న్యూట్రి గార్డెన్ కార్యక్రమానికి పదివేల సీడ్ బాల్స్‌ను అందజేశారన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి- గోకవరం

మండలంలో ఉపాధి హామీ పథకంలో పనులను శుక్రవారం డ్వామా పీడీ, మండల ప్రత్యేకాధికారి కె.నాగమహేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. తిరుమలాయపాలెంలో ఎవెన్యూ ప్లాంటేషన్, జీడి మామిడి తోటలో సరిహద్దుల్లో కందకాలు తవ్వడం, కామరాజుపేట పంచాయతీ జగన్నాథపురంలో రింగు ట్రెంచ్, పండ్ల తోటల పెంపకం పనులను ఆయన పరిశీలించారు. నవంబరు నెలాఖరు నాటికి మండలంలో ఆమోదం పొందిన ఫారం పాండ్ పనులు సోక్ ఫిట్ పనులు పూర్తి చేయాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆయన ఆదేశించారు. అనంతరం ఎంపిడిఒ ఎం.గోవిందు, తహశీల్దారు సాయి ప్రసాద్‌తో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి ఎ.రామ్‌ప్రసాద్, ఎపిఒ పిఎస్ అప్పలరాజు, జెఇ రత్నారాజు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌ను పరిశీలించిన అబ్జర్వర్

ప్రజాశక్తి-చాగల్లు

వివిధ కారణాల వల్ల పాఠశాల విద్యను మధ్యలో మానేసిన వారికి విద్యను కొనసాగించేందుకు ప్రభుత్వం ఓపెన్ స్కూల్ సిస్టం ద్వారా అవకాశం కల్పించిందని ఎపి ఓపెన్ స్కూల్ స్టేట్ అబ్జర్వర్ జి.గోపికృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన చాగల్లు జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల కో ఆర్డినేటర్ పి.వీర్రాజుతో కలిసి కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. మండలంలోని మార్కొండపాడు, మల్లవరం తదితర కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ వీర్రాజు పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

నీటి తీరువా పన్నులు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి - సీతానగరం

మండలానికి సంబంధించి 2024 నాటికి చెల్లించాల్సిన నీటి తీరువా బకాయిలన్నీ త్వరగా వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని తహశీల్దారు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ఆదేశాలను అనుసరించి, ప్రస్తుతం జరుగనున్న నీటి సంఘం ఎన్నికల దృష్ట్యా, నీటి తీరువా బకాయిలన్నీ చెల్లించాల్సి ఉందని తెలిపారు. మండలంలో గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ రెవెన్యూ సహాయకులతో కలసి నీటి తీరువా వసూళ్ల విషయమై డిమాండ్ నోటీసులు జారీ చేయాలని తెలిపారు. వసూళ్ల వేగవంతం చేయాలని సూచించారు.

వెటర్నరీ కార్యాలయంలో రికార్డుల తనిఖీ

ప్రజాశక్తి-గోపాలపురం

గోపాలపురం వెటర్నరీ కార్యాలయంలో రికార్డులను తనిఖీలు నిర్వహించినట్లు డిఎల్‌డిఎ వెటర్నరీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ జి.జేసురత్నం తెలిపారు. శుక్రవారం గోపాలపురం, తాళ్లపూడి మండలాల పరిధిలోని 31 సెంటర్లకు సంబంధించి స్టాక్ వివరాలు రికార్డులను పరిశీలించినట్లు జేసురత్నం తెలిపారు. డాక్టర్ ధరణి బాబు, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖలో ఉద్యోన్నతులు

ప్రజాశక్తి - సీతానగరం

మండల వ్యవసాయ శాఖలో పలువురు అధికారులు పదోన్నతులు పొందారు. సీతానగరం మండల వ్యవసాయ విస్తరణాధికారిగా పనిచేస్తున్న పివి.శ్రీనివాస్ వ్యవసాయ అధికారిగా పదోన్నతి పొందారు. పెద్దాపురం పిఎ టు ఎడిఎగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్నారు. చినకుండేపూడి రైతు సేవ కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలుగా పనిచేస్తున్న ఎన్.గురు ప్రియ సీతానగరం మండల క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిగా, గాడాల గ్రామ వ్యవసాయ సహాయకుడిగా పనిచేస్తున్న శ్యామ్‌సన్ కోరుకొండ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా పదోన్నతి పొందారు.

డిగ్రీ కళాశాలలో నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - సీతానగరం

గౌతమీ నేత్రాలయ, డెల్టా హాస్పిటల్, రమా డెంటల్స్, సీతానగరం పిహెచ్‌సి, డాక్టర్ రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ప్రిన్సిపల్ డి.చిట్టిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. చిట్టిబాబు మాట్లాడుతూ గుండె, కిడ్నీలు, ఊపిరితిత్తులు, నరములు, కళ్లు, మూత్ర సంబంధిత వ్యాధులు, డెంటల్, బిపి, సుగర్, జనరల్ వ్యాధులు, ఇసిజి, రక్తపరీక్షలు వంటివి ఉచితంగా నిర్వహించి మందులు ఇస్తారన్నారు.

విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

లో వోల్టేజ్ సమస్యను అధిగమించి నాణ్యమైన విద్యుత్ను నిరంతరాయంగా సరఫరా చేసేందుకై సుమారు రూ.206 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 400 కెవి విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులు నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మెగా ఇంజనీరింగ్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలోని అయినవిల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 400 కెవి విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులను ఆయన పరిశీలన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు పారిశ్రామికవేత్తలు ఆక్వా రంగం, గృహ అవరాలకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేసేందుకై ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. రావులపాలెం నుండి అయినవిల్లి వరకు సుమారు 36 టవర్లను నిర్మించి నాణ్య మైన విద్యుత్తును నిరంత రాయంగా సరఫరా చేసేం దుకు అన్ని చర్యలు పటి ష్టంగా చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన అయినవిల్లి ప్రాంత రైతాంగానికి విద్యుత్ సరఫరాలో ప్రస్తుతం ఉత్పన్నమవుతున్న సమస్యలను ఆయన అడిగి తెలుసు కున్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే రైతాంగం సూచించిన సమస్యలు ఇకపై ఉత్పన్నం కావన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.రాజబాబు, డిఇలు పుల్లయ్య, రవికుమార్, విజయానంద్ మెగా ఇంజనీరింగ్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


నిర్మాణ పనులు పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

వాకతిప్ప పిహెచ్‌సిలో హెల్త్ సూపర్‌వైజర్‌పై విచారణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని వాకతిప్ప పిహెచ్‌సిలో హెల్త్ సూపర్‌వైజర్ సత్యవతిపై వచ్చిన ఫిర్యాదు పై అడిషనల్ డిఎంహెచ్‌ఒ భరత లక్ష్మి శుక్రవారం విచారణ చేపట్టారు. సూపర్‌వైజర్ రెగ్యులర్ గా విధులకు హాజరు కావడం లేదంటూ అందిన ఫిర్యాదుపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ జరిపేందుకు వచ్చినట్లు అడిషనల్ డిఎంహెచ్‌ఒ భరత లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఎఎన్ఎంలు, ఆశాల నుంచి లిఖితపరంగా వివరాలు సేకరించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఆ గ్రామ ఎంపిటిసి సభ్యుడు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు సంతృప్తికరంగా లేవంటు అడిషనల్ డిఎం హెచ్‌ఒ దృష్టికి తీసుకు వెళ్ళగా పరిశీలిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారులురాకేష్‌చౌదరి, చంద్రమౌళి, ఎఎన్ఎంలు, ఆశాలు, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని వెన్నెల ఆత్మహత్యపై న్యాయ విచారణకు డిమాండ్

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చెముడులంక శ్రీ షిరిడీ సాయి విద్యానికేతన్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని చెక్కపల్లి వెన్నెల(15) ఆత్మహత్య ఘటనపై న్యాయమైన విచారణ జరపాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాలు శుక్రవారం పాఠశాల ఆవరణము నందు ధర్నా నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో పాఠశాల నడుపుతున్నారని జిల్లా ఉన్నతాధికారులకు బాలిక ఫిర్యాదు చేయడంతో పాఠశాల యాజమాన్యం వేధించిన కారణంగా విద్యార్థి వెన్నెల ఆత్మహత్య చేసుకుందని విద్యార్థిని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా యాజమాన్యంతో కుమ్మక్కై మౌనం పాటిస్తున్నారని ఆరోపించారు. దీనిపై న్యాయమైన సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న పాఠశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు. అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలో అన్ని విద్యాసంస్థలకి కనువిప్పు కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్ చేసింది. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ వెంకట్, కొత్తపేట నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శి లు సురేష్ సందీప్, కమిటీ నాయకులు శ్రీరామచంద్ర, కుమార్, శ్యామ్, మండపేట నియోజకవర్గ కన్వీనర్ భాను కార్తిక్, అమలాపురం నియోజకవర్గ కన్వీనర్ సతీశ్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ప్రమాదవశాత్తూ పడి వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని కందరాడ గ్రామంలో బాలాజీ రైస్ మిల్ షెడ్డు పనిచేస్తూ ప్రమాదవశాత్తు పడి వ్యక్తి మృతి చెందాడు. రాయవరం మండలం పసలపూడి గ్రామానికి చెందిన పి.వెంకటరమణ రైస్ మిల్లులో గత మూడు రోజుల నుంచి షెడ్ పని చేస్తున్నాడు. శుక్రవారం పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో తలకు బలమైన గాయం అయ్యి మరణించాడు. సమాచారం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ గుణశేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు వెంకటరమణకు భార్య, పాప, బాబు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సిహెచ్‌సిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక సిహెచ్‌సిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఒక వృద్ధుడు మృతి చెందాడు. గుర్తు తెలియని వ్యక్తి కావడంతో అతని మృతదేహాన్ని కాకినాడ జిజిహెచ్ మార్చురీకి తరలించామని కోరంగి ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. మృతిడి శరీరంపై లేత పసుపు రంగు చొక్కా, నలుపు రంగు నిక్కరు ధరించి సుమారు వయస్సు 55 నుంచి 60 వయస్సు కలిగి ఉన్నాడు. ఎవరికైనా ఈ వ్యక్తి గురుంచి తెలిస్తే వెంటనే కోరింగ పోలీస్ స్టేషన్ నెంబర్ 9440796558కు తెలియచేయాలని కోరారు.

పిఠాపురంలో కల్తీ నెయ్యి స్వాధీనం

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలో కల్తీ నెయ్యి పట్టు పడడం కలకలం రేగింది. స్థానిక లయన్స్ క్లబ్ ఏరియాలో ఓ ఇంట్లో డబ్బాలలో ఉంచిన కల్తీ నెయ్యిని అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. కల్తీ నెయ్యి తయారవుతుందన్న సమాచారంతో మున్సిపల్, పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎస్.కనకారావు మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు పద్మావతి నగర్‌లోని బి.ఫణిప్రసాద్ ఇంట్లో తనిఖీలు నిర్వహించామని జంతువుల కొవ్వు, డాల్డాతో చేసి నిల్వ ఉంచిన 315 కేజీల కల్తీ నెయ్యిని పట్టుకున్నామన్నారు. కల్తీ నెయ్యిని సీజ్ చేసి దానిని ధ్వంసం చేస్తామని, తయారీదారులపై కేసు నమోదు చేస్తామని కమిషనర్ తెలిపారు.

విద్యార్థిని హాసిని అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆలమూరు

టెన్త్ విద్యార్థిని హాసిని స్కూల్‌కి అంటూ వెళ్లి అదృశ్యమైన ఘటనపై ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఆలమూరు ఎస్ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని చెముడులంకకు చెందిన కొంచాడ రాజు, సుజాతల కుమార్తె హాసిని స్థానిక జెడ్‌పి హైస్కూల్లో పదవ తరగతి చదువుతోంది. ఈ నెల 23న బుధవారం ఉదయం ఎప్పటిలాగే తన స్నేహితురాలు దేవితో కలసి పాఠశాలకు వెళ్ళింది. అయితే కొంత సమయం తరువాత తల్లిదండ్రులైన రాజు, సుజాతలకు క్లాస్ టీచర్ ఫోన్ చేసి మీ అమ్మాయి స్కూలుకు రాలేదని తెలియజేశారు. విద్యార్థిని హాసిని కోసం ఆ రోజంతా గాలించి బంధుమిత్రులను సంప్రదించగా ఆచూకీ దొరకకపోవడంతో స్నేహితురాలు దేవిని అడగగా మీ అమ్మాయి మడికికి చెందిన సతీష్ అనే అబ్బాయితో వెళ్లిపోయిందని చెప్పింది. దీనిపై విద్యార్థిని హాసిని తల్లిదండ్రులు వచ్చి ఆలమూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గడ్డి మందు తాగిన యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

తల్లిదండ్రులు మందలించారనే మనస్థాపంతో ఈ నెల 23న యువకుడు గడ్డి మందు తాగాడు. అతడిని ఆసుపత్రికి తరలించగా ఈ నెల 24న చికిత్స పొందుతూ మరణించాడు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని రాజు పాలెంకు చెందిన తాడాల దుర్గాప్రసాద్ (25) తల్లిదండ్రులతో కలిసి ముమ్మిడివరం పోలీస్ క్వార్టర్స్ వెనుక నివసిస్తున్నాడు. ఇతడు ఆఫ్టింగ్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. దుర్గాప్రసాద్ సోదరి అనారోగ్యానికి గురవటంతో పుట్టింటి దగ్గరే ఉండి వైద్య సేవలు పొందుతోంది. వైద్య సేవలకు డబ్బులు లేకపోవడంతో దుర్గాప్రసాద్‌ను తల్లిదండ్రులు సొమ్ములు ఇవ్వట్లేదని మందలించారు. దీనితో మనస్తాపానికి గురైన అతడు ఈనెల 23న గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో అతనిని చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవలకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతను అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మరణించాడు. ఈ మేరకు ఎస్ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి, ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కిడ్నాప్‌నకు యత్నించిన వారిపై కేసు నమోదు


ప్రజాశక్తి - కొత్తపేట

కపిలేశ్వరం మండలం కోరుమిల్లి గ్రామానికి చెందిన దంగేటి వెంకటరత్నం కుమార్తెను కిడ్నాప్ చేయటానికి ప్రయత్నించారని ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలిశెట్టి కృష్ణతో సహా తొమ్మిది మంది కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.సురేంద్ర శుక్రవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి. ఈనెల 20న దంగేటి వెంకటరత్నం ఆమె కుమార్తెతో అంబాజీపేట మండలం ముక్కామల గ్రామం బంధువులు ఇంటికి వెళ్లింది. వారు తిరిగి వస్తుండగా కొత్తపేట బోడుపాలెం వంతెన దాటిన తరువాత సాయిబాబా గుడి సమీపంలో కోరుమిల్లి గ్రామానికి చెందిన పోలిశెట్టి కృష్ణ స్నేహితులతో కలిసి తల్లి, కుమార్తెను అడ్డగించాడు. ఈ సందర్భంగా కృష్ణ కుమార్తె తల్లితో మాట్లాడుతూ మీ కుమార్తె, నేను ప్రేమించుకుంటున్నామని తెలిపాడు. దీనిపై ఈనెల 23న కుమార్తె తల్లి తన కుమార్తెను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నం చేశాడని కృష్ణ, అతని స్నేహితులపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

'ఉచిత గ్యాస్ పంపిణీ' అమలుకు చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీకి అనుగుణంగా సంవత్సరానికి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ అమలు చేయడానికి చర్యలు చేపట్టిందని జిల్లా జెసి టి.నిషాంతి అన్నారు. అమరావతి నుంచి శుక్రవారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ జి.వీర పాండ్యన్, డిసిఎస్ మనజీర్ జిలానిలు జిల్లా జెసిలతో ఖరీఫ్‌లో ధాన్యం సేకరణ, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, చౌక ధరల దుకా ణాలు నిర్వహణ, ధరల నియంత్రణ అంశాలపై వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా జెసి టి.నిషాంతి మాట్లాడుతూ ప్రస్తుతం అమల్లో ఉన్న గ్యాస్ కనెక్షన్ నెంబరు ఆధార్ నెంబరు, రైస్ కార్డు నెంబరు డేటా బేస్ లో ఉన్నవారు ఈ పథకానికి అర్హులవుతారన్నారు. అటువంటి డేటాను డిపార్ట్మెంట్ డేటాతో సరిపోల్చుకున్నాక అర్హులగా నిర్ధారించబడతారన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఈనెల 29 నుంచి మార్చి 30వ తేదీలోపు ఒకటి సిలిండర్ బుక్ చేసుకోవాలన్నారు..ఆ విధం గా బుక్ చేసుకున్న సిలిండర్ కు లబ్ధిదారుడు ధరను ఆన్లైన్‌లోగాని ఆఫ్లైన్లోగాని చెల్లించా లన్నారు.ఆ సిలిండర్ లబ్ధిదారునికి ఇవ్వబడ్డ తర్వాత అతని అకౌంట్లో ఆయిల్ కంపెనీ వారి సబ్సిడీ జమచేస్తారన్నారు లబ్ధిదారు నికి 24 గంటల లోపల సబ్సిడీ సొమ్ములు జమ చేయబడుతుందన్నారు..ఈ సంవత్సరం ఒక సిలిండర్ పొందాక ఆ వినియోగ దారులకి వచ్చే సంవత్సరం మూడు బ్లాకుల్లో ఉచిత సిలిండర్లు అందజేయబడ తాయన్నారు.ఏప్రిల్ ఆగస్టు మార్చి నెలలో ఈ బ్లాకులు ప్రారంభమవుతాయనీ.ఈ పథకంలో ఏ కారణం చేతనైన పేరు మిస్ అయితే వారు సంబంధిత గ్యాస్ కంపెనీని సంప్రదించవచ్చుననీ ఆమె స్పష్టం చేశారు ధాన్యం సేకరణకు సంబంధించి రాండమైజేషన్ ప్రక్రియను రద్దు చేయడం మూలంగా రైతులు తమకు ఇష్టం వచ్చిన మిల్లు లను ఎంపిక చేసుకుని ఆరుగాలం శ్రమించి పండిం చిన ధాన్యాన్ని రైతులు తర లించి అమ్ముకునే వెసులు బాటు ఉందన్నారు నవంబర్ ఆరో తేదీ నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో ప్రారంభించడం జరుగు తుందన్నారు కందిపప్పు, పంచదార నవంబర్ మాసానికి అందు బాటులో ఉంచామన్నారు. ఎడిబుల్ ఆయిల్స్ ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ బాల సరస్వతి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఉద య భాస్కర్, సహాయ మేనేజర్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా జెసి టి.నిషాంతి

పలు గ్రామాల్లో పశుగణన ప్రారంభం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పలు గ్రామాల్లో పశుగణన కార్యక్రమాన్ని శుక్రవారం అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పశువుల వివరాలను లెక్కించారు.

అమలాపురం రూరల్: ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహిస్తున్న భారత్ పశుగణన కార్యక్రమం శుక్రవారం అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో గేదెలు, ఆవులు, మేకలు, పందులు, కోళ్లు తదితర 16 రకాల పెంపుడు జంతువులు ఎన్ని ఉన్నాయన్న దాని పై వివరాలను సచివాలయం సిబ్బంది సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు సత్తి ఆదిలక్ష్మి, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.మనోహర్, కార్యదర్శి స్వాతి, విఆర్ఒ గంధం దొరబాబు, వ్యవసాయ శాఖ అధికారిని ఎన్.వెంకటలక్ష్మి, వెటర్నరీ అసిస్టెంట్ షేక్ అమీర్, సచివాలయం సిబ్బంది లావణ్య,ఆర్ మహేష్,పాల్ ,ఎన్ సతీష్, సలాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం: ఈనెల 25 నుంచి జిల్లాలో ఈ నెల 25వ తేదీ నుంచి పశుగణన ప్రారంభమైందని వెల్ల పశువైద్యులు పి. రామచంద్రరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకు ఒకసారి పశుగణన నిర్వహిస్తారనివివరంచారు పశుగణన చేపట్టడం ద్వారా పశువులకు ఎన్ని టీకాలు కావాలి ఎన్ని మందులు అవసరం అవుతాయి అని తద్వారా బడ్జెట్ కేటాయింపులు జరుగుతాయన్నారు. పశు గణన యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి ఇంటింటికి పశు వైద్య సిబ్బంది పశుగణన సర్వే నిమిత్తం వచ్చినసప్పుడు గణనకు రైతులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు. పశుగణన యొక్క పోస్టర్ వెల్ల పంచాయతీ నందు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరబోయిన సూరిబాబు, ఎంపిటిసి చిక్కాల స్వామి, గ్రామ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కప్పల నరేంద్ర, హాసనబాద, వెల్ల సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


రెడ్డిపల్లిలో నిర్వహించిన పశుగణన కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరించిన సర్పంచ్ తదితరులు

పశుగణన పోస్టర్ ఆవిష్కరణ

మామిడికుదురు: లూటుకుర్రు లో సర్పంచ్ అడబాల రామసత్యనారాయణ (తాత కాపు)ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహిస్తున్న భారత్ పశుగణన పోస్టర్నుశుక్రవారం ఆవిష్కరించారు గ్రామంలో గేదెలు, ఆవులు. మేకలు. పందులు, కోళ్ల మొదలగు 16 రకాల పెంపుడు జంతువులు ఎన్ని ఉన్నాయి తదితతర వివరాలను సచివాలయం సిబ్బందికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, వెటర్నరీ అసిస్టెంట్,. సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

హెల్త్ సెంటర్‌కు వీల్‌చైర్ల బహూకరణ

ప్రజాశక్తి - కొత్తపేట

కమ్యూనిటీ హెల్త్ సెంటర్(ఏరియా ఆసుపత్రి) వికలాంగు పేషెంట్లు సౌకర్యార్థం కొత్తపేట స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ సౌజన్యంతో ఐదు వీల్‌చైర్లను బ్రాంచ్ మేనేజర్‌రెడ్డి శివస్వామి చేతుల మీదుగా అందజేసినట్లు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.దుర్గాప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో వీటిని అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఏటా స్టేట్ బ్యాంక్ వారోత్సవాలను పురస్కరించుకుని తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ ఏడాది కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు చైర్లను బహూకరించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ మోర్త వంశీ, మనోహర్, రవి, ప్రసాద్, నాయుడు, గనిరాజు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌బిఐ మేనేజర్ తదితరులు

'పేరాబత్తుల విజయానికి కృషి చేయాలి : మంత్రి సుభాష్

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి పట్టభద్రులు కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆయన శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఎన్‌డిఎ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రసంగించారు. ఎన్నికల్లో గత వైసిపి ప్రభుత్వాన్ని ఓడించింది నిరుద్యోగులు, ఉపాధ్యా యులేనని అన్నారు. పట్టభద్రులైన నిరుద్యోగులు పట్టాలు చేత పట్టుకుని ఉద్యోగాలు లేక అలమటించారని ఉపాధ్యాయులు మొదటగా వైసిపి ప్రభుత్వంపై వ్యతిరేక శంఖం పూరించారని వ్యాఖ్యానించారు. చంద్రబాబు సిఎం అయిన వెంటనే ఉపాధ్యాయుల పోస్టులకు మొదటి సంతకం చేశారని, పెంచిన పింఛన్ల సొమ్మును వెంటనే క్రమం తప్పకుండా అందజేస్తు న్నారని ఆయన వివరించారు. దీంతో పాటుగా మరో వారం రోజుల్లో ఉచిత గ్యాస్ సిలిండర్లు కూడా అందజేస్తారని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, టిడిపి నాయకులు రామారావు, అక్కల యశ్వంత్ రాయ్, డాక్టర్ ఎం రాంబాబు, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు చింతపల్లి వీరభద్రరావు, సీనియర్ పార్టీ నాయకులు గరికిపాటి సూర్యనారాయణ, వర్తకసంఘం నాయకులు కంచుమర్తి బాబురావు, చందమామ వాసు, వాసంశెట్టి సత్యం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి సుభాష్

ఆర్ఒ ప్లాంట్‌కు రూ.రెండు లక్షల విరాళం

ప్రజాశక్తి -దేవరపల్లి

ప్రజల తాగునీటి అవసరం కోసం ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు యర్నగూడెం గ్రామ మాజీ సర్పంచ్ పోతుల బాబూరావు తన కుమారుడు శ్రీకాంత్ పేరిట రూ.రెండు లక్షలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారనిసర్పంచ్ బొంతా భరత్ బాబు తెలిపారు. త్వరలోనే ఆచంట రంగారావు బస్‌స్టాండ్ సమీపంలో ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. బాబూరావు గతంలో ఏలూరు వైపు వెళ్లే విద్యార్థులు, ప్రయాణికుల సౌకర్యార్థం రూ.11 లక్షలు విరాళం అందించారని తెలిపారు.

ఓఎన్‌జిసిలో ఉపాధి కల్పించాలని వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

ఓఎన్‌జిసిలో స్థానికులకు ఉపాధి కల్పించాలని కూటమి నాయకులు తహశీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పెదపళ్ళ కూటమి నాయకులు మాట్లాడుతూ మండలంలోని పెదపళ్ళ పంట పొలాల్లో ఓఎన్‌జిసి ఎన్నో ఏళ్లుగా తన కార్యక్రమాలు నిర్వహిస్తూ రూ.కోట్లు విలువైన సహజవాయువును వెలికి తీసుకుని తరలించుకుంటుందన్నారు. అయితే పాత లీజునే కొనసాగిస్తూ ఉండడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవడంతో పాటు, ఓఎన్‌జిసి కార్యకలాపాలతో గ్రామంలోని భూగర్భ జలాల నాణ్యత దెబ్బతిందన్నారు. స్థానిక గ్యాస్ కలెక్షన్ సెంటర్లో గానీ ఇతరత్రా ప్రదేశాల్లో గానీ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని ఇతరత్రా పలు అంశాలను ప్రస్తావిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.

పశుగణనను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో అక్టోబర్ 25 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకూ 21వ అఖిల భారత పశుగణన ప్రక్రియ జరుగుతుందని, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశఉంచారు. శుక్రవారం పశు గణన ప్రక్రియను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ జెడి ఎస్.సూర్యప్రకాశరావు, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ సిబ్బంది జిల్లాలోని ప్రతి ఇంటికి వెళ్లి వివరాలను నమోదు చేస్తారన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి వికసిత్ ఆంధ్ర ప్రణాళిక రూపకల్పనకు ఈ పశుగణన ప్రక్రియ ఉపయోగపడుతుందన్నారు. ఈ పశుగణన దేశమంతటా ప్రతీ ఐదేళ్లకోసారి జరుగుతుందన్నారు. గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, పోనీస్ గాడిదలు, మిథున్స్ యాక్స్, కంచర గాడిదలు, ఒంటెలు, ఏనుగులు, కుక్కలు, కుందేళ్లు, పక్షి జాతులైన కోళ్ళు, బాతులు, టర్కీ కోళ్లు, ఇతర పెంపుడు జంతువుల వివరాలు గణన చేస్తారన్నారు. ఇందుకు అవసరమైన సిబ్బందిని, సూపర్‌వైజర్లను నియమించి పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చామని తెలిపారు.

జేగురుపాడులో భారీ అన్నదానం

ప్రజాశక్తి-కడియం

జేగురుపాడులో విజయదుర్గాదేవి ఆలయం వద్ద దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారం ఆలయం వద్ద భారీఅన్నదానం నిర్వహించారు. గ్రామంతో పాటుగా పరిసర గ్రామాల నుంచి వేలసంఖ్యలో ప్రజలు ఈ అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బుడ్డిగ గణపతి, గ్రామ పెద్దలు నాగిరెడ్డి రామకృష్ణ, పాతూరి రాజేష్, మరెడ్డి రమేష్, కర్రి చినబాబు, దుడే శివ, యన్నమని అబ్బు, హనుమంతు శ్రీను, వనమాలి బాలాజీ, పళ్ల దుర్గారావు, బుడ్డిగ గణపతి, ఆలయ కమిటీ సభ్యులుపాల్గొన్నారు.


అన్నదానంలో పాల్గొన్న ప్రజలు